దోబీఘాట్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్, ఎస్‌పి, జాయింట్ కలెక్టర్

సమగ్రంగా చర్చించేనా?

- ఖరీఫ్‌పై లోతైన చర్చ అవసరం
- యూరియా కొరతపై నివారణేదీ
- కదలని ఉక్కు పరిశ్రమ పనులు
- నేడు జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం

జిల్లా ప్రగతిపై సమగ్రంగా చర్చించడంపై సందేహం నెలకొంది. జిల్లాలోని 10 నుంచి 12 ప్రధాన ప్రభుత్వ శాఖలకు చర్చను పరిమితం చేస్తుండడం విమర్శలకు ఆస్కారాన్ని కలిగిస్తోంది. శనివారం జడ్‌పి చైర్మన్ రామగోవిందరెడ్డి అధ్యక్షతన జిల్లా సర్వసభ్య సమావేశం నిర్వహణకు సర్వం సిద్ధమైంది. ఖరీఫ్‌లో నెలకొన్న వర్షాభావ పరిస్థితుల్లో సాగని సాగు, రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం కారణంగా అందరికీ అందని అన్నదాత సుఖీభవ, వృద్ధాప్య, వికలాంగ పింఛన్ల తొలగింపు వంటి సమస్యలపై లోతుగా చర్చించాల్సిన అవసరం ఉంది. జిల్లా ప్రగతి చోదకశక్తులైన వ్యవసాయ, పారిశ్రామిక, నీటిపారుదల, విద్య, వైద్య విభాగాలు ఎదుర్కొంటున్న ప్రతికూలతలు జిల్లా ప్రగతిని ప్రశ్నార్థకం చేస్తున్నాయి. జిజిహెచ్ సూపర్‌స్పెషాలిటీ, క్యాన్సర్ విభాగాలకు వైద్యనిపుణులు, నర్సింగ్, టెక్నీషియన్స్ కొరతపై దృష్టి సారించాలి. పారిశ్రామిక, విద్య విభాగాల్లో కీలకమైన కొప్పర్తి, ఉక్కు పరిశ్రమ, ఆర్కిటెక్చర్ యూనివర్శిటీ నిర్మాణ పనులపై చర్చించాల్సి ఉంది.

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

జిల్లా రైతాంగం ఎరువుల కొరతతో సతమతమవుతోంది. ఖరీఫ్ చివరి వారంలో కురిసిన అరకొర వర్షాల నేపథ్యంలో సాగు ఊపందు కుంది. ఫలితంగా యూరియా, డిఎపి తదితర ఎరువుల కొరత తలెత్తింది. జిల్లాలో వరి, వేరుశనగ, పత్తి పంటలు ప్రధానమైనవి. బంగాళాఖాతంలో ఇటీవల ఏర్పడిన అల్పపీడనం కారణంగా అరకొర వర్షాలు కురవడంతో ఆయకట్టు తోపాటు మెట్టప్రాంతాల్లో రైతులు విత్తడం సాగు ఊపందుకుంది. జిల్లా అవసరాలకు సరిపడా ఎరువులను అందుబాటులో ఉంచక పోవడంతో రైతాంగం తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంది. కలెక్టర్, మొదలుకుని అధికారులు చెప్పేది ఒకటి, క్షేత్రస్థాయిలో పరిస్థితి మరోలా ఉండడాన్ని గమనించాల్సి ఉంది. ఉద్యాన పంటలైన చీనీ, ఉల్లి ధరలు గణనీయంగా పడిపోవడం ఆందోళన కలిగిస్తోంది. బడ్జెట్‌లో ప్రతి పాదించిన ధరల స్థిరీకరణనిధి సహాయంతో ఆదుకోవాల్సిన అవసరం ఉరుముతోంది.

జిల్లాలో 3.16 లక్షల ఎకరాల్లో సాగు చేయడం తెలిసిందే. పంటల దిగుబడులన్నీ ఒక్కసారిగా రావడంతో మార్కెట్లో ధరల కొరత ఏర్పడింది. ప్రభుత్వమే ఉత్పాతనల్ని కొను గోలు చేయాల్సిన అవసరం ఉరుముతోంది. రైతుల భూముల వివరాలను ఆన్ లైన్ చేయక పోవడంలో రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం అడుగునా కనిపిస్తోంది. వీరి నిర్లక్ష్యం కారణంగా సర్కారుకు చెడ్డపేరు వస్తోందనే సంగతిని అధికారులు, రాజకీయ నాయకత్వం గుర్తించాల్సిన అవసరం ఉంది. నేటికీ చాలామందికి తల్లికివందనం, ఫీజురీయింబర్స్‌మెంట్ జమ చేయక పోవడంపై నిలదీయాల్సిన అవసరం ఉంది. రాష్ట్రంలో కూటమి సర్కారు అధికారంలో ఉండడంతో జిల్లా పాలనా యంత్రాంగం ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తి చూపడంలో మీనమేషాలు లెక్కిస్తుండడం ఆందోళన కలిగిస్తోంది. వైద్యసేవల తీరుతెన్నులను పరిశీలిస్తే జిజిహెచ్ సూపర్‌స్పెషాలిటీ, కేన్సర్ విభాగాలకు వైద్యనిపుణులు, నర్సింగ్ సిబ్బంది, ఆధునిక పరికరాల ఆపరేటర్ల నియామకం వంటి అంశాలపై స్పష్టతను రాబట్టడంలో జిల్లా పరిషత్ పాలనా యంత్రాంగం విఫలమవుతోంది. అన్నమయ్య ప్రాజెక్టు పునరుద్ధరణ, శ్రీనివాసపురం రిజర్వాయర్ల పనులను పూర్తి చేయాల్సి ఉంది. జిఎన్‌ఎస్‌ఎస్ ఫేజ్-2 పనుల్లో కదలిక, హంద్రీనీవా నుంచి కుప్పానికి తరలించిన కృష్ణాజలాలు, అన్నమయ్య జిల్లాలోని శ్రీనివాసపురం రిజర్వాయర్‌ను

ఎందుకు రాలోదో నిలదీయాల్సి ఉంది. కడప మున్సిపల్ కార్పొరేషన్‌లో దేవునికడప రహదారి విస్తరణ పెండింగ్, నాలుగు స్ట్రోమ్ డ్రెయిన్ పనుల పురోగతి ప్రశ్నార్థంకగా మారింది. గండికోట, సోమశిల, పైడిపాలెం నిర్వాసితుల మొరను ఆలకించే నాధుడే కరువయ్యారు. సర్వరాయసాగర్, బ్రహ్మసాగర్, చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ పరిధిలోని లింగాల కాల్వ లీకేజీ, యురేనియం పైప్‌లైన్ పనుల నత్తనడకను సమీక్షించాలి. యురేనియం వ్యర్థాల నిర్వహణలోని టెయిల్ పాండ్ పటిష్టతను సమీక్షిం చాల్సి ఉంది. యర్రబల్లి-పార్నపల్లి పైప్‌లైన్ పనుల ఆలస్యం కారణంగా యురేనియం నిర్వాసిత గ్రామా లకు తాగునీటి సమస్య ఎప్పటికి పరిష్కా రమవు తుందో తెలియలేదు. గండికోట నిర్వాసితు లకు అదనపు పరిహారం హామీ అమలు కావడం లేదు.

ఉక్కు పరిశ్రమ పురోగతి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న సామెతను తలపిస్తోంది. 2024 సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో అధికార, ప్రతి పక్షాలు అధికారం కోసం పరస్పరం పోటీలు పడి ఇచ్చిన హామీల్లో ఉక్కు పరిశ్రమ ఒకటి, అటువంటి ఉక్కు పరిశ్రమ ఏర్పాటులో ఆశించిన పురోగతి కనిపించడం లేదు. కంపెనీ పరిమాణం, ఉత్పాదనం, ఉద్యోగితను అమాంతం తగ్గించి మొక్కుబడిగా జెఎస్‌డబ్ల్యూ కంపెనీకి అప్పగించడంపై ఆశలు సన్నగిల్లిన వాతావరణం కనిపిస్తోంది. 2019 సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో అప్పటి ముఖ్యమంత్రి హోదాలో చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ ఏమిటి, ఇప్పుడు ఆచరణలో జరుగుతున్నదేమిటనే చర్చ నడుస్తోంది. ఇప్పటికైనా జిల్లా పరిషత్ పాలకవర్గం జిల్లా సమగ్రాభివృద్ధిపై సమగ్రంగా చర్చించాల్సిన అవసరం ఎంతైనా ఉందని చెప్పడంలో సందేహం లేదు.

పకడ్బందీగా సిఎం పర్యటన ఏర్పాట్లు

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సెప్టెంబర్ ఒకటవ తేదీన రాజంపేట మండలంలో పర్యటించనున్నారు. సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారు. లబ్ధిదారులతో ముఖాముఖి మాట్లాడుతారు. ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను శుక్రవారం సాయంత్రం కలెక్టర్ శ్రీధర్ చామకూరి, జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, ఎస్‌పి విద్యాసాగర్ నాయుడు, రాజంపేట తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి చమర్తి జగన్మోహన్‌రాజుతో కలిసి హెలిప్యాడ్‌తో పాటు కార్యకర్తలతో సమావేశం నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లపై బోయినపల్లిలో పర్యటించారు. బోయినపల్లిలోని వైజంక్షన్‌కు సమీపంలో చర్చి వద్ద హెలికాప్టర్ ల్యాండింగ్ అయ్యేందుకు పరిశీలన చేశారు. ముఖ్యమంత్రి రజకులను పరామర్శిం చేందుకుగాను రజకుల దోబీఘాట్‌ను పరిశీలించారు. మదనగోపాలపురం వెళ్లే రహదారిలోని రాజీవ్ స్వగృహకు ఎదురుగా ఉన్న స్థలాన్ని సభకు, ఎంజీపురం పంచాయతీలోని ఇసుకపల్లికి వెళ్లే రహదారిలోని స్థలాన్ని కార్యకర్తల సమావేశానికి అవసరమైన ప్రాంతాలను పరిశీలించారు. వాహనాల పార్కింగ్ కోసం పాత ఆర్‌డిఒ కార్యాలయం వద్ద పరిశీలించారు. ముఖ్యమంత్రి కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లు, ప్రదేశాల ఎంపికపై రేపటితో పూర్తి సమాచారం అందనుంది. కార్యక్రమంలో రాజంపేట సబ్ కలెక్టర్ హెచ్.ఎస్.భావన, ఎఎస్‌పి మనోజ్ రామనాథ్ హెగ్డే, తహశీల్దార్ పీర్ మున్నీ, పట్టణ సిఐ నాగార్జున, మన్నూరు సిఐలు ప్రసాద్ బాబు, బి.వి.రమణ, టిడిపి ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న వెంకటేశ్వర్లు

8, 9,10వ తేదీల్లో కడపలో

వ్య.కా.స జాతీయ సమావేశాలు

- రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు

ప్రజాశక్తి - కడప అర్బన్

అఖిలభారత వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ సమావేశాలు సెప్టెంబర్ 8, 9,10వ తేదీల్లో కడపలో నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర ప్రధాక కార్యదర్శి వి.వెంకటేశ్వర్లు తెలిపారు. శుక్రవారం సిఐటియు జిల్లా కార్యాలయంలో ప్రజా సంఘాల సన్నాహక సమావేశం వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు శివకుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ 8వ తేదీ ఉదయం 10 గంటలకు కొత్త బస్టాండ్ నుంచి భారీ ప్రదర్శన ప్రారంభమవుతుందని చెప్పారు. అక్కడి నుంచి 11 గంటలకు పాతబస్టాండ్‌కు చేరుకుంటుందని పేర్కొన్నారు. అక్కడ బహిరంగ సభ నిర్వహిస్తారని తెలిపారు. 22 రాష్ట్రాల నుంచి 200 మంది ప్రతినిధులు వస్తున్నారని చెప్పారు. ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఆర్థివేత్తలు, వ్యవసాయ రంగ నిపుణులు హాజరవుతారని పేర్కొన్నారు. మూడు రోజుల పాటు నిర్వహించే సమావేశాల్లో నాలుగు సెమినార్లు ఉంటాయని తెలిపారు. వ్యవసాయ సమస్య, వ్యవసాయ కార్మిక సంఘం కార్మికుల వలసలు, ప్రభుత్వ విధానాలు, ఎగుమతుల, దిగుమతుల సుంకాలు, సంక్షేమ రంగం, రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న ప్యాకేజీలు, కడప అభివృద్ధిపైన రకరకాల సెమినార్లు ఉంటాయని చెప్పారు. ఇప్పటికే ఏడు కమిటీలను ఏర్పాటు చేశామన్నారు. సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు జి.చంద్రశేఖర్, జిల్లా కార్యదర్శి అన్వేష్, సిఐటియు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శ్రీనివాసులురెడ్డి, మనోహర్, జెవివి నాయకులు రాజశేఖర్ రాహుల్, గోపాలకృష్ణయ్య, మహేష్, రామమోహన్, వెంకటేశ్వర్లు, వివిధ ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.



సిఐ రాఘవ రెడ్డిని సన్మానిస్తున్న టిడిపి మైనార్టీ నాయకులు

నేరాలకు పాల్పడితే కఠిన చర్యలు : సిఐ

ప్రజాశక్తి-వాల్మీకిపురం

వాల్మీకిపురం సర్కిల్ పరిధిలో అసాంఘీక కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టి సారించాలని వాల్మీకిపురం సిఐ రాఘవరెడ్డిని మైనార్టీ నాయకులు కోరారు. ఇటీవల బదిలీపై వచ్చిన సిఐ రాఘవరెడ్డిని శుక్రవారం మండలంలోని తెలుగుదేశం పార్టీకి చెందిన మైనార్టీ నాయకులు మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దొంగతనాలు, దోపిడీలు, అల్లర్లు జరగకుండా చూడాలని పేర్కొన్నారు. అనంతరం సిఐ రాఘవరెడ్డికి పూలహారం వేసి, దుశ్శాలవతో సన్మానించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ నేరాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో మాజీ సింగల్ విండో వైస్ ప్రెసిడెంట్ కువైట్ బాబు, రాజంపేట పార్లమెంట్ కార్యదర్శి సయ్యద్ షబ్బీర్, నియోజకవర్గ మైనార్టీ అధ్యక్షులు సయ్యద్ బాష, మండల మైనార్టీ అధ్యక్షులు కువైట్ సయ్యద్ బాష, నాయకులు సయ్యద్ షఫీ, బషీర్, నవాజ్, మాజీ సర్పంచ్ రాజేంద్రాచారి, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ముఖ్య అతిథి మురళి

ఉద్యోగ అవకాశాలపై విద్యార్థులకు అవగాహన

ప్రజాశక్తి-మదనపల్లె: మదనపల్లె సమీపంలోని మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ ప్లేస్‌మెంట్ విభాగం ఆధ్వర్యంలో బి.టెక్ మొదటి సంవత్సరం విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలపై అవగాహన సదస్సు నిర్వహించినట్లు వైస్ ఛాన్సలర్ డాక్టర్. యువరాజ్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బెంగళూరుకు చెందిన ప్యారిటెక్ సాఫ్ట్ అండ్ అఛీవర్స్ ఐటి సిఇఒ మురళి పగడాల హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ భవిష్యత్ ఉద్యోగ అవకాశాలను సమయానికి గ్రహించి, వాటికి తగిన ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు. విద్యార్థులు తమ కమ్యూనికేషన్ స్కిల్స్‌లో పటిమతో పాటు ఖచ్చితత్వంపై దృష్టి పెట్టాలని, దాని కోసం ఓర్పుతో కృషి చేయాలని పిలుపునిచ్చారు. ముందుగా ఎంచుకునే ఫీల్డ్ ఎంత ముఖ్యమో అర్థం చేసుకొని, ఆ రంగంలోని సవాళ్లను స్వీకరించే ధైర్యం పెంపొందించుకోవాలని సూచించారు. ఇంటర్వ్యూల సమయంలో పరిశ్రమ అంచనాలను గుర్తించడం, సాంకేతిక పరిజ్ఞానాన్ని విస్తరించుకోవడం అత్యంత అవసరమని చెప్పారు. ఇంటర్వ్యూలను సమర్ధవంతంగా ఎదుర్కొనే నైపుణ్యాలు, ప్రిపరేషన్ వ్యూహాలు, ఆచరణాత్మక మార్గదర్శకత్వం విజయానికి దోహదపడతాయని విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో స్టూడెంట్స్ కో-ఆర్డినేటర్ డాక్టర్ చంద్రమోహన్, ప్లేస్‌మెంట్స్ కో-ఆర్డినేటర్ జయచంద్ర, విద్యార్థులు పాల్గొన్నారు.

ముగిసిన డిఎస్‌సి సర్టిఫికెట్ల పరిశీలన

ప్రజాశక్తి-కడప అర్బన్ : మెగా డిఎస్‌సి-2025 ఉత్తీర్ణులైన అభ్యర్థుల సర్టిఫికెట్ల వెరిఫికేషన్ శుక్రవారంతో ముగిసింది. రాయలసీమ జోన్ పరిధిలో 1247 మంది అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలనకు హాజరు కావాల్సి ఉంది. ఇందులో 17 మంది వివిధ కార ణాలతో హాజరు కాలేకపోయారు. అధికారులకు తాము వస్తామని వారు సమాచారం అందజేశారు. వీరి సర్టిఫికెట్లను శనివారం డిఇఒ కార్యాలయంలో అధికారులు పరిశీలించనున్నారు. ప్రశాంతంగా సర్టిఫికెట్ల పరిశీలన ముగియడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. ఇక్కడ ఎలాంటి సమస్యలు రాకుండా పటిష్ట చర్యలు, సౌకర్యాలు కల్పించడంతో ప్రక్రియను పూర్తి చేశామని డిఇఒ షంషుద్దీన్ పేర్కొన్నారు.

సర్టిఫికెట్ల పరిశీలన కోసం ఏర్పాటు చేసిన సౌకర్యాలు

4న 5కె రెడ్ రన్ మారథాన్ : డిఎంహెచ్‌ఒ

ప్రజాశక్తి-రాయచోటి టౌన్

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సొసైటీ ఆదేశాల మేరకు జిల్లా ఎయిడ్స్ నియంత్రణ, నివారణ సంస్థ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సంయుక్తంగా నిర్వహిస్తున్న యూత్ ఫెస్ట్-2025 భాగంగా హెచ్‌ఐవి, ఎయిడ్స్, ఎస్‌ఐటిపై అవగాహన కోసం సెప్టెంబర్ 4వ తేదీన 5కె రెడ్ రన్ మారథాన్‌ను నిర్వహించనున్నట్లు డిఎంహెచ్‌ఒ డాక్టర్ కె.లక్ష్మీనరసయ్య పేర్కొన్నారు. శుక్రవారం డిఎంహెచ్‌ఒ కార్యాలయంలో జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 5కె రెడ్ రన్ ఉదయం 5.30 గంటలకు స్థానిక గవర్నమెంట్ డిగ్రీ కళాశాల నుంచి నారాయణరెడ్డిపల్లె వరకు, అక్కడి నుంచి గవర్నమెంట్ డిగ్రీ కళాశాల వరకు మారథాన్ నిర్వహించేందుకు ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ పరుగు పోటీలో అన్ని ప్రభుత్వ, ప్రయివేటు కళాశాలలు, విశ్వవిద్యాలయలలో చదువుతున్న 17 నుండి 25 సంవత్సరాలు వయసు గల వారు అర్హులని తెలిపారు. ఈ పోటీలలో గెలుపొందిన పురుషులకు, మహిళలకు, ట్రాన్స్ జెండర్స్‌కు వేర్వేరుగా మొదటి బహుమతిగా రూ.10 వేలు, రెండవ బహుమతిగా రూ.ఏడు వేలు ఇస్తామని చెప్పారు. ఈ పోటీలో గెలుపొందిన వారు రాష్ట్ర స్థాయి పోటీలలో కూడా పాల్గొంటారని చెప్పారు. ఈ పోటీలలో పాల్గొనదలచిన వారు అన్నమయ్య జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రయివేటు కళాశాలలు, విశ్వవిద్యాలయలలోని ఎన్‌ఎస్‌ఎస్ అధికారుల ద్వారా గూగుల్ ఫారం లింక్ ద్వారా తప్పకుండ నమోదు చేసుకోవాలన్నారు. ఏమైనా సందేహాల

మాట్లాడుతున్న డిఎంహెచ్‌ఒ లక్ష్మీనరసయ్య

కోసంక్రీడశాఖ అధికారి మస్తాన్ 7386901200, జిల్లా సూపర్వైజర్ పి.వి.ప్రసాద్ 9959550368, ఆర్ఆర్‌సి కో-ఆర్డినేటర్స్ వెంకటరావు, పి.వి.విశ్వ ప్రసాద్ (9490782453, 9502374642), ప్రాజెక్ట్ మేనేజర్ టి.స్వాతి 7569166129లను సంప్రదించాలని జిల్లా అధికారులు తెలిపారు. కార్యక్రమంలో అడిషనల్ డిఎంహెచ్‌ఒ డాక్టర్ రమేష్ బాబు, జాతీయ సేవ పథకం (ఎన్‌ఎస్‌ఎస్) అధికారి రామ్మోహన్‌రెడ్డి, గుర్రప్ప జిల్లా క్రీడా శాఖాదికారి మస్తాన్, గౌస్ బాషా, జిల్లా నెహ్రు యువ కేంద్ర-మై భారత్ ప్రతినిధి వెంకటేశ్వర్లు, డిఐఇఒ రవి, జిల్లా రెడ్ రిబ్బన్ క్లబ్బు కో-ఆర్డినేటర్ వెంకటరావు, విశ్వ ప్రసాద్, క్లస్టర్ ప్రోగ్రామ్ మేనేజర్ భాస్కర్, క్రిడశాఖ కోచ్ శ్రీనివాసరాజు పాల్గొన్నారు.

రేపు జెవివి జిల్లా మహాసభలు

ప్రజాశక్తి-రాయచోటి అర్బన్ : పట్టణంలో ఈ నెల 31వ తేదీన జన విజ్ఞాన వేదిక జిల్లా మహాభలను నిర్వహించనున్నట్లు ఆ సంస్థ జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రకాష్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం ఉదయం తొమ్మిది గంటలకు పట్టణంలోని వైవి ఎన్ఆర్ డిగ్రీ కళాశాలలో మహాసభలు నిర్వహించనున్నారు. సభలలో సంస్థ భవిష్యత్తు కార్యాచరణను రూపొందిం చడంతోపాటు నూతన జిల్లా కార్యవర్గాన్ని ఎన్నుకోనున్నట్లు తెలిపారు. మహాసభల విజయవంతం ఉపాధ్యాయ, మేధావి వర్గాలు కృషి చేయాలంటూ కోరారు.

నేటి నుంచి అండర్-23 క్రికెట్ మ్యాచ్‌లు

ప్రజాశక్తి - కడప: జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 30 నుండి కడపలోని ఎసిఎ, కెఎస్ఆర్ఎం క్రికెట్ మైదానంలో ఎసిఎ సౌత్ జోన్ అండర్-23 మల్టీడే క్రికెట్ టోర్నమెంట్ మ్యాచ్‌లు ప్రారంభం కానున్నాయి. ఈ టోర్నమెంట్‌లో ఆంధ్ర సౌత్ జోన్‌కు చెందిన కడప, కర్నూలు, చిత్తూరు, నెల్లూరు, అనంతపురం జిల్లా జట్లు పాల్గొంటున్నాయి. మైదానాలను సిద్ధం చేశారు. ప్రారంభ మ్యాచ్‌లలో రాజారెడ్డి ఎసిఎ స్టేడియంలో కర్నూలు-నెల్లూరు జట్లు, కెఎస్ఆర్ఎం క్రికెట్ మైదానంలో కడప-చిత్తూరు జట్లు తలపడనున్నాయి.

హంద్రీ జలాలకు జలహారతి

ప్రజాశక్తి-మదనపల్లె

మండలంలోని కొత్తపల్లిలో స్థానిక ప్రజలు నిర్వహించిన జలహారతి కార్యక్రమంలో ఎమ్మెల్యే షాజహాన్‌బాషా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన హంద్రీ-నీవా జలాలకు పూజా కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో టౌన్ బ్యాంక్ చైర్మన్ నాదెళ్ల విద్యాసాగర్, టిడిపి నాయకులు, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

హంద్రీ కాలువలో జలహారతి ఇస్తున్న ఎమ్మెల్యే

రూ.10 వేల కోట్లు కేటాయించాలి

- వామపక్ష నాయకుల డిమాండ్

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఒకటవ తేదీన జిల్లా పర్యటనలో భాగంగా రాజంపేటకు వస్తున్న సందర్భంగా జిల్లా ప్రజానీకానికి ఏం మేలు చేస్తారో, ఏమి చేశారో నిర్దిష్ట ప్రణాళికతో చెప్పాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పి.మహేష్, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సి.రవికుమార్,

మాట్లాడుతున్న వామపక్ష నాయకులు

సిపిఐ పట్టణ కార్యదర్శి ఇ.సికిందర్ పేర్కొన్నారు. శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ జిల్లా విడిపోయి మూడేళ్లు దాటినా జిల్లా పరిస్థితి ఏమాత్రం మెరుగుపడలేదని తెలిపారు. జిల్లాలో ఉన్న సాగు, తాగునీరు ప్రాజెక్టులు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉన్నాయన్నారు. అన్నమయ్య ప్రాజెక్టు ఇసుకాసుర్ల ధన దాహానికి కొట్టుకొని పోయి మూడేళ్లయినా ఇంతవరకూ ఆ ప్రాజెక్టు కొట్టుకపోవడానికి కారకులెవరో కనిపెట్టి వారిపై చర్యలు లేవని పేర్కొన్నారు. ఆనాడు ప్రతిపక్ష నేతగా చంద్రబాబు వరద ప్రాంతాల్లో పర్యటన చేసి కారకులను కఠినంగా శిక్షించాలని చేసిన డిమాండ్ అధికారంలోకి రాగానే మరిచారా అని ప్రశ్నించారు. ప్రాజెక్టు కమిటీల పేరుతో కాలయాపన చేయడం తప్పితే నిర్మాణం ఎప్పుడు పూర్తి చేస్తారో చెప్పాలని తెలిపారు. గాలేరు నగరి సుజల స్రవంతి మొదలుపెట్టి మూడున్నర దశాబ్దాలు అవుతున్నా ఇంతవరకు పూర్తి కాలేదని, దానిపైన ఖచ్చితమైన ప్రణాళిక ప్రకటించాలని కోరారు. వెలిగల్లు, ఝరికోన ప్రాజెక్టుల కుడి, ఎడమ కాలువను ఎప్పుడు పూర్తి చేస్తారో చెప్పాలన్నారు. మదనపల్లె వాసుల దాహార్తిని తీర్చే చిప్పిలి సమ్మర్ స్టోరేజ్ ఎప్పుడు పూర్తి చేస్తారో చెప్పాలని, జిల్లాలో మూతపడ్డ పరిశ్రమలు, సిటిఎం స్పిన్నింగ్ మిల్లు, పీలేరు నూనె విత్తనం కర్మాగారం, కోడూరు అప్పా జ్యూస్ ఫ్యాక్టరీ, నందలూరు ఆల్విన్, రైల్వే లోకోషెడ్ పరిశ్రమలు మూతపడి జిల్లా యువతకు ఉపాధి దొరకక అవస్థలు పడుతున్నారని, వాటి స్థానంలో ప్రత్యామ్నాయ పరిశ్రమల స్థాపన చేస్తారో లేదో చెప్పాలని డిమాండ్ చేశారు. జిల్లాలో పండించే మామిడి, టమోటా, బొప్పాయి లాంటి ఉద్యాన పంటల ఆధారిత పరిశ్రమల ఏర్పాటుకు ప్రణాళిక ప్రకటించాలని కోరారు. రాజంపేటలో గత ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు వైద్య కళాశాల ఏర్పాటు చేయాలని తెలిపారు. వికలాంగుల పింఛన్ల తొలగింపును ఉపసంహ రించుకోవాలన్నారు. జిల్లాలో దొరికే సహజ సంపదలతో పరిశ్రమల ఏర్పాటు విషయంపై చిత్తశుద్ధి చూపించాలని, జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం రూ.పది వేల కోట్లు కేటాయింపు చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జిల్లా పర్యటనలో ఈ జిల్లా అభివృద్ధిపైన ప్రకటనలు చేయాలని, తూతూ మంత్రంగా ప్రచార ఆర్భాటాల కోసం పర్యటన చేయరాదని తెలిపారు. సమావేశంలో నాగేశ్వరరావు, రమణ, రాముడు, రాఘవ పాల్గొన్నారు.

జిల్లా కేంద్రానికి మున్సిపల్ కౌన్సిల్‌లో ఏకగ్రీవ తీర్మానం

రాజంపేటను జిల్లా కేంద్రం చేయాలని మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానించారు. శుక్రవారం మున్సిపల్ చైర్మన్ పోలా శ్రీనివాసులురెడ్డి అధ్యక్షతన జరిగిన మున్సిపల్ సమావేశంలో రాజంపేట కేంద్రంగా రాజంపేటను జిల్లా చేయాలన్న తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. ఇందుకు సమావేశంలో పాల్గొన్న కౌన్సిలర్లు అందరూ తమ ఆమోదం తెలియజేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్‌రెడ్డి పాల్గొని పలు తీర్మానాలను ఆమోదించారు.

జిల్లా కేంద్రం ఏర్పాటుతోనే అభివృద్ధి సాధ్యం : జెఎసి

రాజంపేట అభివృద్ధి చెందాలంటే జిల్లా కేంద్రం సాధించుకుంటేనే సాధ్యమవుతుందని రాజంపేట జిల్లా కేంద్రం సాధన కమిటీ పేర్కొంది. శుక్రవారం జాయింట్ యాక్షన్ కమిటీ (జెఎసి) ఆధ్వర్యంలో జిల్లా కేంద్రం సాధన కొరకు ఆర్‌అండ్‌బి అతిథి గృహం వద్ద నుంచి తపాలా కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి జనరల్ పోస్ట్ మాస్టర్ హబీబుల్లా, పోస్టల్ అసిస్టెంట్ లక్ష్మీనారాయణకు నాలుగు వేలకుపైగా పోస్ట్ కార్డులను అందజేసి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌లకు చేరవేయాలని కోరారు. ఈ సందర్భంగా జెఎసి నాయకులు మాట్లాడుతూ అందరికీ ఆమోగ్యమైన, అనుకూలమైన రాజంపేటను జిల్లా కేంద్రం చేయడం ద్వారా ప్రజలు హర్షిస్తారని తెలియజేశారు. కార్యక్రమంలో జెఎసి కన్వీనర్ తరిగోపుల లక్ష్మీనారాయణ, ప్రయివేటు పాఠశాలల సంఘం అధ్యక్షుడు ప్రభాకర్ నాయుడు, కమిటీ నాయకులు బాశినేని వెంకటేశ్వర్లు నాయుడు, మాజీ కౌన్సిలర్ మీసాల వెంకటసుబ్బయ్య, మాజీ రాష్ట్ర డైరెక్టర్ గండికోట గుల్జార్ భాష, కత్తి సుబ్బరాయుడు, పి.వరదయ్య, పాఠశాలల యజమానులు వెంకటేశ్వర రెడ్డి, నందకిషోర్, సుభాష్, అబ్బిగారి గోపాల్, తరిగోపుల చెంగల్ రాయుడు, ఆల్ మదర్ మసీదు, కడప సిఐడబ్ల్యూఎస్ సొసైటీ నాయకులు అన్వర్‌బాష, జావీద్, నజీర్, అన్వర్ బాష, పట్టణంలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు పాల్గొన్నారు.

ర్యాలీగా వెళుతున్న జెఎసి నాయకులు

బ్లీచింగ్ పౌడర్‌ను చల్లుతున్న ఆశా కార్యకర్త

పెద్దూరు రోడ్డులో మురుగునీరు తొలగింపు

- ప్రజాశక్తి వార్తకు స్పందన

ప్రజాశక్తి-గాలివీడు

'రోడ్డుపై పారుతున్న మురుగునీరు' అనే శీర్షికతో శుక్రవారం ప్రజాశక్తి దినపత్రికలో ప్రచురితమైన వార్తకు అధికారులు స్పందించారు. డిఎం హెచ్ఒ, జిల్లా మలేరియా సబ్ యూనిట్ అధికారి బి.జయరామయ్య పారిశుధ్య చర్యలు చేపట్టాలని పంచాయతీ సెక్రటరీ, సర్పంచ్ దృష్టికి తీసుకెళ్లారు. శుక్రవారం పెద్దూర్ రోడ్డులో మురుగునీటి తొలగించి పారిశుధ్య చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మురుగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం అధికారుల దృష్టికి తీసుకెళతామని చెప్పారు. ప్రతి రోజూ పంచాయతీ సిబ్బందితో శుభ్రం చేయిస్తామని చెప్పారు. పంచాయతీలు అపరిశుభ్రంగా ఉండటం వలన అంటువ్యాధులు ప్రబలే అవకాశం ఉందన్నారు. వీటి వల్ల మలేరియా, డెంగీ, చికున్‌గున్యా వంటి విషజ్వరాలు ప్రబలే అవకాశముందన్నారు. వైద్యసిబ్బంది ఆ ప్రాంతంలో అబైట్ ద్రావణం, బ్లీచింగ్ పౌడర్ పిచకారి చేశారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ సురేంద్ర రెడ్డి, ఎంపిహెచ్ఎ మల్లికార్జున, ఎఎన్ఎం సిద్దమ్మ , ఆశా కార్యకర్త సుప్రియ పాల్గొన్నారు.

ముగిసిన క్వాంటమ్ వ్యాలీ హ్యాకథాన్

ప్రజాశక్తి - రైల్వేకోడూరు

డాక్టర్ వైఎస్ఆర్ ఉద్యాన విశ్వవిద్యాలయం పరిధిలోని అనంతరాజుపేట ఉద్యాన కళాశాలలో నిర్వహించిన క్వాంటమ్ వ్యాలీ హ్యాకథాన్ అంతర్గత పోటీలు ముగిసినట్లు కళాశాల అసోయేట్ డీన్ డాక్టర్ పీటీ శ్రీనివాస్ తెలిపారు. క్వాంటమ్ టెక్నాలజీ ఆధారిత సమస్యల పరిష్కారాలపై తమ సృజనాత్మక, కోడింగ్ నైపుణ్యాలు, వినూత్న ఆలోచనలను విద్యార్థులు ప్రదర్శించారన్నారు. ఈ పోటీలలో చక్కని ప్రతిభ చూపిన వంశీ, గీతిక టీలు సెప్టెంబరు 10న తిరుపతి శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో నిర్వహించే సెమీఫైనల్ పోటీలకు ఎంపికయ్యారని పేర్కొన్నారు.

వీరబల్లి: మాట్లాడుతున్న ఎంఇఒ కృష్ణయ్య

ఉల్లాస్‌తో అక్షరాస్యత పెంచాలి

ప్రజాశక్తి-వీరబల్లి

అక్షర ఆంధ్ర ఉల్లాస్ ద్వారా అక్షరాస్యత పెంచాలని ఎంఇఒ కృష్ణయ్య తెలిపారు. శుక్రవారం మండల పరిషత్‌సభా భవనంలో మండల స్థాయిలో ఇన్‌చార్జ్ ఎంపిడిఒ బసిరెడ్డి అధ్యర్యంలో జరిగిన వాలంటరీ టీచర్లకు ఒక్కరోజు శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతూ మండలంలోని 2380 మంది నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నామనారు. మండల వ్యాప్తంగా 238 అక్షర కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. వెలుగు ఎపిఎం ఖాదర్‌వలి మాట్లాడుతూ మహిళా సంఘాలలోని నిరక్షరాస్యులను గుర్తించి ఒక్కొక్క కేంద్రంలో 10 మంది చొప్పున ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి రోజూ 2 గంటలు వీడియో చిత్రాల ద్వారా కుటుంబం, ఆచారాలు, పరిశుభ్రత, ఆరోగ్యం, ఎన్నికలు, పిల్లల పెంపక, చట్టాలపై అవగాహన కల్పించడం, డిజిటల్ లావాదేవీలు మొదలగు అంశాలపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ఐసిడిఎస్ అధికారి సరస్వతమ్మ మాట్లాడుతూ పిల్లల పెంపకం తల్లి దండ్రుల భాధ్యతపై వివరించారు. అంగన్వాడీ పాఠశాలల్లో లభించే పోషక విలువలతో కూడిన ఆహారం అర్థులందరికీ అందేలా చేస్తామన్నారు. కార్యక్రమంలో సిసిలు నాగేంద్ర, కృష్ణయ్య, సుధాకర్, గంగాధర్, ఉపాధిహామీ ఇసి ఆంజనేయులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, విఒఎలు, వాలంటరీ టీచర్లు పాల్గొన్నారు. **బి.కొత్తకోట :** సంపూర్ణ అక్షరాస్యతే లక్ష్యంగా ముందుకు సాగుదామని ఎంపిడిఒ కృష్ణవేణి పిలుపునిచ్చారు. పట్టణంలోని ఎంపిడిఒ కార్యాలయంలో అక్షర ఆంధ్ర (ఉల్లాస్) ఎంపిడిఒ ఆధ్వర్యంలో వీటీలకు ఒక రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ అక్షరాస్యత తరగతులు త్వరగా ప్రారంభించాలని అన్నారు. ప్రతిరోజూ బోధన సాగేలా చూడాలని, ఎల్లవేళలా అందుబాటులో ఉంటామన్నారు. నిరంతరం ఏపిఎం, ఎపిఒల పర్యవేక్షణ ఉండాలన్నారు. వాచక బోధనతో పాటు, ఫైనాన్షియల్, డిజిటల్, ఫంక్షనల్ లిటరసీపైన కూడా అవగాహన కలిగించాలని, 2029 నాటికి సంపూర్ణ అక్షరాస్యత సాధించాలని సూచించారు. సమావేశంలో ఎంఇఒ రెడ్డిశేఖర్, ఎపిఎం, ఎపిఒ, సిడిపిఒ, సూపర్‌వైజర్లు, విటిలు, విఒఎస్‌లు పాల్గొన్నారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం

ప్రజాశక్తి-వాల్మీకిపురం



వాల్మీకిపురం: డాక్టర్ రిచర్డ్ స్టీఫెన్‌ను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

విద్యార్థి దశ నుంచిక్రీడల్లో పాల్గొనడం ద్వారా శరీరానికి మానసిక ఉల్లాసం, ఉత్సాహం లభిస్తాయని మండలంలోని నగిరి మడుగు పిహెచ్‌సి డాక్టర్ రిచర్డ్ స్టీఫెన్ అన్నారు. స్థానిక డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో నిర్వహించిన తెలుగు దినోత్సవం, క్రీడా దినోత్సవంలో పాల్గొని, వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ క్రీడల్లో పాల్గొనాలని, తద్వారా శారీరక ఉల్లాసమే కాకుండా క్రీడ సర్టిఫికెట్ల ద్వారా ఉద్యోగ అవకాశాలు కూడా లభిస్తాయన్నారు. ప్రతి రోజు వ్యాయామాలు చేయాలని, క్రీడల్లో పాల్గొనాలని సూచించారు. విద్యార్థినీలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకొని ధ్యాన్ చంద్ చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. అనంతరం డాక్టర్ రిచర్డ్ స్టీఫెన్‌ను ఉపాధ్యాయులు సన్మానించి, మొక్కను అందించారు. కార్యక్రమంలో ఎఎన్ఎం గాయత్రి, వైద్య సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. **రామాపురం :** విద్యార్థి దశ నుండే క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించుకోవాలని మెప్మా పీడీ లక్ష్మీదేవి విద్యార్థులకు సూచించారు. మండలంలోని నీలకంఠరావుపేట జడ్‌పి(తెలుగు)లో తనిఖీ చేశారు. వ్యాసరచన, క్రీడా పోటీల్లో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులు అందించారు.

మదనపల్లె పురపాలక సంఘము

ఆర్.ఓ.సి.నెం.522/2015/ఎ1 పురపాలక సంఘ కార్యాలయము తేది:22-04-2024

ఈ-ప్రొక్యూర్మెంటు టెండరు నోటీసు

మదనపల్లె పురపాలక సంఘము నందు క్రింద తెలిపిన పనులకు గాను ఈ-ప్రొక్యూర్మెంటు ద్వారా టెండర్లు ఆహ్వానించడమైనది.

వ.నెం.	నిధులు	టెండర్ ఐ.డిలు	ఇ.సి.వి.మొతం
1.	సాధారణ నిధులు (02 పనులు) (ప్రజారోగ్య శాఖ)	840430, 840437	రూ.8.40 లక్షలు

పై పనులకు సంబంధించిన పూర్తి వివరముల కొరకు e-procurment market place నందు చూడవలెను మరియు ఆఫీసు పనివేళలందు సంబంధిత అధికారులను సంప్రదించగలరు.
బిడ్ డాక్యుమెంట్ డౌన్ లోడ్ చేసుకొనుటకు మొదలు తేది : 30.08.2025: 11:00 AM
బిడ్ డాక్యుమెంట్ డౌన్ లోడ్ చేసుకొనుటకు చివర తేది : 08.09..2025: 11:00 AM
బిడ్ డాక్యుమెంట్లు స్వీకరించుటకు చివర తేది : 08.09..2025 11:15 AM
షరతులు : ఏ కారణము తెలుపకుండా టెండరును పాక్షికముగా కానీ, పూర్తిగా కాని రద్దుపరచుటకు/నిరాకరించుటకు కమీషనరు వారికి పూర్తి అధికారములు కలవు.

కమీషనరు, మదనపల్లె పురపాలక సంఘము

ఘనంగా తెలుగు భాషా దినోత్సవ వేడుకలు

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

పట్టణంలోని మన్నూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం తెలుగుభాష, క్రీడా దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కొండూరు పరిమళ ఆధ్వర్యంలో తెలుగు ఉపాధ్యాయులు మల్లెల హైమావతి, పి.శ్రీనివాసులు, తోట శ్రీనాథ్‌బాబు, వ్యాయామ ఉపాధ్యాయులు పెంచలమ్మ, రమేష్‌బాబు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ రకాలైన పోటీలను నిర్వహించి విద్యార్థులకు బహుమతులను అందించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రధానోపాధ్యాయురాలు పరిమళ, తెలుగు ఉపాధ్యాయిని మల్లెల హైమావతిలు మాట్లాడుతూ గిడుగు రామమూర్తి పంతులు తెలుగు భాషకు చేసిన సేవను కొనియాడారు. మాతృభాష తెలుగు పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని వారు పిలుపునిచ్చారు. **కలకడ:** తేనె కన్నా మధురమైనది తెలుగు భాష అని అవధాని లోక జగన్నాథ శాస్త్రి పేర్కొన్నారు. మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తెలుగు లో గిడుగు రామమూర్తి జయంతి సందర్భంగా తెలుగు భాషా దినోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించినట్లు తెలిపారు. గిడుగు రామ్మూర్తి , కవిత్రయం కవులైన నన్నయ, తిక్కన, ఎర్ర ప్రగడ విగ్రహాలకు పూలమాలలు వేసి వారిని గురించి స్మరించుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా అవధాని లోక జగన్నాథ శాస్త్రి మాట్లాడుతూ నేటి సమాజంలో తెలుగు భాష పట్ల మక్కువ పెంచేలా విద్యార్థి దశ నుండి తెలుగును మరింత బలోపేతం చేయడానికి ఇంటర్మీడియట్ స్థాయిలో తెలుగు భాషను నిర్బంధం చేయాలని సూచించారు. అనంతరం కడపకు చెందిన రంగస్థలం కళాకారుడు మధుబాబు తెలుగు భాష వైశిష్ట్యాన్ని విద్యార్థులకు తెలియజేసినట్లు తెలిపారు. క్రీడా దినోత్సవం సందర్భంగా ధ్యాన్‌చంద్ చిత్రపటానికి పూలమాలవేసి వ్యాయామ ఉపాధ్యాయులు క్రీడా దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. స్థానిక ఆదర్శ పాఠశాలలో తెలుగు భాష దినోత్సవం ఘనంగా నిర్వహించినట్లు ప్రిన్సిపల్ గోవిందు తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వెంకటసుబ్బయ్య, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు. **వీరబల్లి :** ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తెలుగు భాష దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ అజంతుల్లా మాట్లాడుతూ తెలుగు భాష చాలా గొప్పదని దాని ఉనికిని కాపాడుకునే బాధ్యత మన పైన ఉందన్నారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ రఘురామయ్య మాట్లాడుతూ తెలుగు భాష గొప్పతనాన్ని అందరూ తెలుసుకోవాలని అమ్మ భాష లాంటి మాతృ భాషను ప్రతి ఒక్కరూ అలవాటు చేసుకోవాలని విద్యార్థులకు ఆయన సూచించారు. **రైల్వే కోడూరు :** డాక్టర్ వైఎస్ఆర్ ఉద్యాన విశ్వవిద్యాలయం పరిధిలోని అనంతరాజు పేట ఉద్యాన కళాశాలలో శుక్రవారం గిడుగు రామమూర్తి జయంతి సందర్భంగా తెలుగు భాష దినోత్సవం నిర్వహించారు. కళాశాల ఇంచార్జ్ అసోసియేట్ డీన్ డాక్టర్ పిటి.శ్రీనివాస్ గిడుగు రామ్మూర్తి చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఆయన చేసిన సేవలను కొనియాడారు. వ్యవహారిక భాషాభివృద్ధికి ఆయన చేసిన గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో ఒఎస్ఎ డాక్టర్ ముకుందలక్ష్మి, ఎన్ఎస్ఎస్ ప్రొగ్రామ్ ఆఫీసర్లు డాక్టర్ హరి మల్లికార్జునరెడ్డి, డాక్టర్ నిశ్చల పాల్గొన్నారు. **లక్కిరెడ్డిపల్లి :** తెలుగు భాషా దినోత్సవం అంతర్జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా శుక్రవారం స్థానిక ఎపి మోడల్ స్కూల్లో గిడుగు రామ్మూర్తి, మేజర్ ధ్యాన్‌చంద్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్రదేశంలోని వ్యవహారిక భాషా ఉద్యమానికి మూలపురుషుడు గిడుగు రామ్మూర్తి అని కొనియాడారు. ధ్యాన్‌చంద్ సుప్రసిద్ధ భారతీయ హాకీ ఆటగాడన అన్నారు. హాకీ క్రీడల్లో ప్రపంచ అత్యుత్తమ క్రీడాకారుల్లో ఒకడు గోల్స్ చేయడంలో మంచి ప్రతిభ కనబరిచేవాడని అన్నారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు. **బి.కొత్తకోట :** పట్టణంలోని వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తెలుగుభాషా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా యన్.క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ వ్యవహారిక భాషా పితామహుడు గిడుగు రామ్మూర్తి జయంతిని తెలుగుభాష దినోత్సవంగా జరుపు కుంటామన్నారు. అందరికీ అర్థమయ్యే భాషను ప్రోత్సహించడమే వ్యవహారిక భాషా ఉద్యమమని, దేశ భాషలందు తెలుగు లెస్స అని శ్రీకృష్ణదేవరాయలచే, ఇటాలియన్ ఆఫ్ ద ఈస్ట్ అని విదేశీయులచే కొనియాడబడిందన్నారు. మన తెలుగు భాష, ప్రపంచంలో అత్యధికంగా మాట్లాడుతున్న భాషలలో మన భాష 16వ అతి పెద్ద భాష అని గుర్తుచేశారు. కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు. **నందలూరు :**మండలంలోని నాగిరెడ్డిపల్లి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల ఆవరణలో తెలుగు భాషా, క్రీడా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. పాఠశాలప్రధానోపాధ్యాయులు గంగనపల్లి వెంకటరమణ అధ్యక్షతన జరిగిన ఈ వేడుకల్లో రాయచోటి డిప్యూటీ డిఇఒ నాగయ్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యవహారిక భాషా ఉద్యమ పితామహుడు గిడుగు వెంకట రామమూర్తి పంతులు తెలుగు భాషకు గొడుగు వంటి వాడని, మేజర్ ధ్యాన్ చంద్ హాకీ క్రీడా మాంత్రికుడిగా భారతదేశానికి ఎనలేని సేవలు అందించాడని పేర్కొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సదస్సులో మౌలాని, ప్రత్యూష, హర్షిణి, మాళవిక, భావన, తెలుగు తల్లి వేషధారణలో చిన్నారి అలరించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు గ్లోరీ కిరణ్ ఉజాల, నాగిశెట్టి లక్ష్మీనారాయణ, శిల్పి ఆనందచారి, జి.వి. ప్రసాదరావు, గొంటుముక్కల వెంకటరమణ పాల్గొన్నారు **నిమ్మనపల్లె :** మండలంలోని ఆదర్శ పాఠశాలలో తెలుగు భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించినట్లు ప్రిన్సిపల్ కె.సత్యనారాయణ మూర్తి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు భాషా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదర్శ పాఠశాలల్లోని విద్యార్థులు సాంప్రదాయాలు, సంస్కృతులు ఉట్టిపడేలా కార్యక్రమాలను నిర్వహించారన్నారు. విద్యార్థులు సాంప్రదాయ బద్ధంగా వేషధారణ ధరించి రామాయణం, మహాభారతం, భాగవతాల్లోని ప్రాముఖ్యత కలిగిన పాత్రలను అద్భుతంగా ప్రదర్శించారని తెలిపారు. తెలుగు భాష ప్రాముఖ్యతను నిశితంగా తెలియజేసినట్లు తెలిపారు. సాంప్రదాయ **పీలేరు:** తెలుగు వ్యవహారిక భాషోద్యమ పితామహుడు గిడుగు రామమూర్తి పంతులని వక్తలు తెలిపారు. తెలుగు భాషా సమితి ఆధ్వర్యంలో శుక్రవారం పీలేరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ప్రేమరాణి అధ్యక్షతన గిడుగు రామమూర్తి పంతులు జయంతిని తెలుగు భాషా దినోత్సవంగా ఆచరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన విశ్రాత తెలుగు ఉపాధ్యాయుడు విద్వాన్ బిక్కిపాటి ప్రసాద్ మాట్లాడుతూ గిడుగు రామమూర్తి పంతులు వ్యవహారిక భాషా ఉద్యమానికి వేసిన మొదటి అడుగని, తెలుగు భాష మృత భాష కాదని, అమృత భాషని చాటిచెప్పిన యుగవైతాళికులని, తెలుగు మాట్లాడుదాం తెలుగు పాట పాడుదామని, దేశభాషలందులెస్స తెలుగేనని, తెలుగు కవులు రచించిన గొప్ప నీతి పద్యాలను పాడి విద్యార్థులను తరింపజేశారు. కార్యక్రమంలో వాణిజ్య శాస్త్ర అధ్యాపకులు దామోదర్ రాజు, మెయిన్ ఉన్నత పాఠశాల తెలుగు పండితులు నరసింహులు, ప్రభుత్వ ఉన్నత పాఠశాల తెలుగు పండితులు నాగవేణి, ఉపాధ్యాయులు ఎర్రయ్య, రమణ, రమణా రెడ్డి, భారతి, బాలాజీ నాయక్, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, తెలుగు భాషాభిమానులు పాల్గొన్నారు.**పుల్లంపేట :** మండల కేంద్రంలోని శాంతినికేతన్ హైస్కూల్‌లో ఘనంగా తెలుగుభాషా దినోత్సవ వేడుకలు నిర్వహించారుకార్యక్రమంలో విద్యార్థులు చందనం, దీప్తి తెలుగు తల్లి వేషధారణలో అందరినీ ఆకర్షించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ శ్రీనివాసులు మాట్లాడుతూ గిడుగు వెంకటరామమూర్తి గుర్తింపుగా ఆయన జన్మదినాన్ని తెలుగు భాషా దినోత్సవం గా జరుపుకుంటారు అని వివరించారు.**చిట్వేలి :** విద్యార్థులందరూ వారి చదువుతోపాటు ఆటలలోను మంచి ప్రతిభను కనబరిచాలని ప్రధానోపాధ్యాయులు బి.దుర్గరాజు తెలిపారు. స్థానిక జడ్‌పి హైస్కూల్‌లో మాతృభాషా దినోత్సవం, జాతీయ క్రీడా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.గిడుగు రామ్మూర్తి మరియు ధ్యాన్ చంద్ చిత్ర పటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సుభాష్ చంద్రబోస్, తిరుమల విశ్వనాథం, రాజేష్ శేఖర్, పెంచలయ్య, పురుషోత్తం చంద్ర, వెంకటరమన ,రఫీ, చెన్నయ్య, సోఫియా, కళావతి, సుహాసిని, గీతారాణి, శిల్పకళ, సుజాత, సునీత, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులకు క్విజ్, వకృత్వ పోటీలు, క్రీడా పోటీలు నిర్వహించి బహుమతులు ప్రదానం చేశారు.

కలకడ : సంప్రదాయ దుస్తుల్లో విద్యార్థులు

గ్రామాల్లో తాగునీటి సమస్య లేకుండా చర్యలు : ఎంపిపి

మాట్లాడుతున్న ఎంపిపి విజయలక్ష్మీ

ప్రజాశక్తి-రామాపురం

గ్రామాల్లో తాగునీటి సమస్య లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సర్పంచులు, గ్రామ అధికారులకు ఎంపిపి గడికోట విజయలక్ష్మి సూచించారు. స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలోని సభా భవనంలో శుక్రవారం ఎంపిపి అధ్యక్షతన మండల సర్వసభ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ గ్రామాలలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉన్నచోట గ్రామస్థాయి అధికారులు, సర్పంచులు ప్రత్యేక చర్యలు తీసుకొని ప్రజలకు తాగునీటి సమస్య లేకుండా చూడాలన్నారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య శాఖ డాక్టర్ వినోద్‌కుమార్ మాట్లాడుతూ ప్రస్తుత సీజన్‌లో అంటువ్యాధులు ప్రబలే అవకాశం ఉందని ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. దోమలు కాటుకు గురి కాకుండా ప్రతి ఒక్కరూ దోమతెరలు వాడలన్నారు. గ్రామాల్లో జ్వరాలు వచ్చిన వెంటనే స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వస్తే వారికి వైద్య పరీక్షలు చేసి మందులు ఇస్తామన్నారు. వికలాంగులకు సంబంధించిన పింఛన్లు సదరం సర్టిఫికెట్ ప్రకారం పింఛన్ ఇవ్వడం జరుగుతుందన్నారు. మండల వ్యాప్తంగా 4999 మందికి వివిధ రకాల పింఛన్లుకు సంబంధించి రూ.2.15కోట్లు మంజూరు అయిందన్నారు. వృద్ధులు, వితంతువుల, దివ్యాంగులకు సెప్టెంబర్ 1వ తేదీనసచివాలయ సిబ్బంది పింఛన్లను పంపిణీ చేస్తారని చెప్పారు. ఉపాధిలో ఉపాధి కూలీలకు గత మూడు నెలల నుంచి కూలీ డబ్బులు రాలేదని సభ దృష్టికి ప్రజా ప్రతినిధులు తీసుకువచ్చారు. ఈ విషయంపై ఎంపిడిఒ స్పందిస్తూ త్వరలో కేంద్రం నుంచి నిధులు మంజూరు అయినా వెంటనే కూలీల అకౌంటల్లో జమ చేయడం జరుగుతుందన్నారు. మండలంలో గతంలో మంజూరైన పక్కా గృహాలను ఇంతవరకు కొంతమంది లబ్ధిదారులు నిర్మించుకోలేదని ప్రభుత్వం ఇనుము, సిమెంటును మంజూరు చేస్తే లబ్ధి దారులు సులువుగా గృహాలను నిర్మించుకుంటారని సభ్యులు సభ దృష్టికి తీసు కువచ్చారు. కార్యక్రమంలో జడ్‌పిటిసి మాసన వెంకటరమణ, మండల ఉపాధ్యక్షుడు రవిశంకర్‌రెడ్డి, అధికారులు, సర్పంచులు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయం : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-నిమ్మనపల్లె

రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తోందని మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్‌బాషా పేర్కొన్నారు. శుక్రవారం మండలంలో ఆయన విస్తృతంగా పర్యటించారు. ఎమ్మెల్యేకి అడుగడుగునా కూటమి నాయకులు ఘన స్వాగతం పలికారు. స్థానిక కూటమి నాయకులతో కలసి పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించి, సిఎం ఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ముందుగా రాచవేట వారిపల్లె గ్రామంలో సచివాలయం వద్ద, రాచవేటివారిపల్లెలో సుమారు రూ. 7 లక్షలతో 170 మీటర్లు వేసిన సిసి రోడ్డు లను ప్రారంభించారు. వడ్డిపల్లెలో రూ.2లక్షలతో కొత్తగా వేసిన తాగునీటి బోరును ఆయన ప్రారంభించారు. గుండ్లబురుజు హరిజనవాడలో సిఎస్ఐ కమ్యూనిటీ భవన నిర్మాణానికి భూమి పూజ చేశారు. అనంతరం దిగువ మాచిరెడ్డిగారిపల్లెలో పరుకూరు సరోజమ్మకు రూ. 91 వేలు, దివిటివారిపల్లెలో బి.సుశీల కు రూ. 25,837లు, వెంకోజిగారిపల్లెలోని అంబేద్కర్ కాలనీకి చెందిన సంజీవగాళ్ళ సురేంద్రకు రూ.82,562లు, సైదాపేటలో ఎస్.నసురుద్దీన్ కు రూ. 68,306లు, సింగంవారిపల్లెలో కాండ్లమడుగు ఖాదర్‌భాషా కు రూ. 32,900లను సుమారు రూ.3లక్షలు సిఎం సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తాము ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను 16 నెలల పరిపాలన కాలంలోనే నెరవేర్చి సూపర్ సిక్స్ పథకాలను సూపర్ హిట్ చేసిన ఘనత సిఎం చంద్రబాబుకు దక్కుతుం దన్నారు. సూపర్ సిక్స్ పథకాల సూపర్ హిట్‌తో నేడు ప్రజలు ఎంతో ఆనం దంగా ఉన్నారని తెలిపారు. ప్రజలకు సంక్షేమ పథకాలు ఒక్కటే కాకుండా రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తూ వారికి ఉపాధి అవకాశాలను సృష్టిస్తున్నామన్నారు. ఇప్పటికే తామే ఇచ్చిన హామీలలోని మెగా డిఎస్‌సిని దిగ్విజయంగా పూర్తి చేశామన్నారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని, ప్రతి పల్లెను, ప్రతి ఇంటికి వచ్చి ఆ ఇంటిలోని మహిళలను, రైతులను, విద్యార్థులను, నిరుద్యోగులను పలకరించి వారి సమస్యలను స్వయంగా తెలుసుకొని పరిష్కరిస్తానన్నారు. సూపర్ సిక్స్ పథకాల సూపర్ హిట్ కార్యక్రమాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకుపోవాలని స్థానిక నాయకులు కార్యకర్తలకు సూచించారు. కార్యక్రమంలో రాజంపేట పార్లమెంటరీ టిడిపి అధికార ప్రతినిధి ఆర్ జే వెంకటేష్, టిడిపి మండల అధ్యక్షులు పుర్రా వెంకటరమణ, మాజీ మండలాధ్యక్షులు రాజన్న, జనసేన పార్టీ మండల అధ్యక్షులు ప్రదీప్‌సింగ్, మాజీ జడ్‌పిటిసి రెడ్డప్ప రెడ్డి, మల్లికార్జున, సుధాకర్‌రావు, శ్రీపతి, సుధాకర, దేవేంద్ర రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

సిసి రోడ్డును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే షాజహాన్‌బాషా

అన్నదానం గొప్పది

ప్రజాశక్తి-నందలూరు

నాగిరెడ్డిపల్లి గ్రామపంచాయతీలోని స్వామి వివేకానందనగర్‌లో మేస్త్రి గోపాల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక ఉత్సవాల్లో భాగంగా సర్పంచ్ జంబు సూర్యనారాయణ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా సర్పంచ్ సూర్యనారాయణ ను ఆలయ నిర్వాహకులు ప్రత్యేక పూజలు నిర్వహించి ఘనంగా సత్కరించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు నాగేంద్ర, ఆదినారాయణ, అరిగే హరిబాబు ధనుంజయనాయుడు, హనుమంతు, పవన్‌కుమార్ పాల్గొన్నారు.

ఉత్సాహంగా ఉట్టి కొట్టే కార్యక్రమం

ప్రజాశక్తి-బి.కొత్తకోట

పట్టణంలోని రంగసముద్రం రోడ్డులో గల శ్రీ కార్తికేయ పెట్రోల్ బంకు సమీపంలో పట్టణం పోకనాటివీధి యువత ఏర్పాటు చేసిన వినాయకుడి విగ్రహం వద్ద గణేష్ ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. శుక్రవారం ఉట్టికొట్టే కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో యువత ఎంతో ఉత్సాహంగా పాల్గొని సందడి చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రతిఏడాది వినాయక చవితి వేడుకలను ఎంతో ఘనంగా నిర్వహించుకోవడం ఆనవాయితీ అన్నారు.

ఎరువుల దుకాణాలను తనిఖీ చేస్తున్న విజిలెన్స్ అధికారులు

అందుబాటులో యూరియా

ప్రజాశకి-రైల్వేకోడూరు

ప్రభుత్వ వద్ద తగినంత మోతాదులో యూరియా అందుబాటులో ఉందని జిల్లా రీజనల్ విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి, ఎఎస్‌పి జి.శ్రీనివాసరావు అన్నారు. పట్టణంలోని ఎరువులు, పురుగుమందుల, విత్తన డీలర్ల దుకాణాలను వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్ణయించిన ధర్లకంటే అధికంగా విక్రయించిన లేదా ఇతర వస్తువులతో కలిపి యూరియా కొనుగోలు చేయాలని రైతులను ఒత్తిడి చేసిన క్రిమినల్ కేసులు నమోదు చేసేందుకు వెనుకడబమని హెచ్చరించారు. ప్రభుత్వ వద్ద యూరియా రైతులకు తగినంతగా అందుబాటులో ఉందని రైతులు ఇది గమనించాలని ఆయన తెలిపారు. కార్యక్రమంలో విజిలెన్స్ అధికారులు, మురళీకృష్ణ, కానిస్టేబుల్ టిప్పు సుల్తాన్, మండల వ్యవసాయ అధికారి పి సందీప్, విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ ఎ.సుధీర్ వర్మ పాల్గొన్నారు.

వైకోటకు ఆర్‌టిసి బస్సును నడపాలి

ప్రజాశక్తి-పుల్లంపేట : ఓబులవారిపల్లి మండల పరిధిలోని వై కోట గ్రామంలో సుమారు 2వేల కుటుంబాలు 5600 మంది ప్రజలు నివసిస్తున్నారని ఆ గ్రామానికి ఆర్‌టిసి బస్సును నడపాలని శుక్రవారం వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గ కార్యదర్శి ఎం.జయరామయ్య ఆధ్వర్యంలో రాజంపేట ఆర్‌టిసి డిఎం కి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా జయరామయ్య మాట్లాడుతూ వై కోట ప్రాంతంలో విద్యార్థులు, వ్యవసాయ కూలీలు, బడుగు బలహీన వర్గాల వారు ప్రతినిత్యం కోడూరుకు వెళ్లి పనులు కోసం వెళతారని అన్నారు. స్కూలు విద్యార్థులకు కూడా పాఠశాలలకు సమయపాలనకు వెళ్లడం లేదని తెలిపారు. వై కోట గ్రామాన్ని ఆనుకొని అనంతరాజుపేట రామయ్యపాలెం, నారాయణ రాజుపోడు, చలంపాలెం, వెంగళరాజుపోడు, కంద్రిక, సున్నపురాలపల్లె, అద్దిపల్లె గ్రామాల వారికి కూడా ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. వై కోటకి ఆర్‌టిసి బస్సును ఇవ్వని పక్షంలో వై కోట గ్రామ మహిళలతో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కోడూరు బస్టాండ్‌లో నిరసన చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో నియోజకవర్గ కార్యదర్శి వెంకటరమణ, మల్లికా, కటారి గోపాల్, మేకల రామయ్య, కె.రమణ పాల్గొన్నారు.

గర్భిణులకు పౌష్టికాహారం తప్పనిసరి

ప్రజాశక్తి-రామాపురం

గర్భిణులు, బాలింతలు పౌష్టికాహారం తప్పని సరిగా తీసుకోవాలని మెప్మా పీడీ, మండల స్పెషల్ ఆఫీసర్ లక్ష్మీదేవి పేర్కొన్నారు. మండలంలోని చిట్లూరు సెక్టార్ పరిధిలోని పోతుకూరుపల్లె అంగన్వాడీ కేంద్రాన్ని శుక్రవారం ఆమె ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రీ స్కూల్ యాక్టివిటీస్ చేయించారు. పిల్లలకు మెనూ ప్రకారం వంట చేశారా లేదా తనిఖీ చేఉశారు. గర్భిణులు, బాలింతలకు పాలు గుడ్లు సక్రమంగా ఇస్తున్నారా లేదా అని ఆరా తీశారు. పిల్లల ప్రీస్కూల్ యాక్టివిటీస్ స్కూల్‌కి వచ్చేముందు శుభ్రంగా ఎలా రావాలి, అంగన్వాడీ కార్యకర్త పిల్లలకు ఏ విధంగా విద్యా బోధన అందిస్తుందో పరిశీలన చేశారు.కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్లు సుజాత, అరుణకుమారి, అంగన్వాడీ కార్యకర్త, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

పోలీసుల సూచనలు పాటించాలి

ప్రజాశక్తి-వాల్మీకిపురం: ఏలాంటి అల్లర్లు, గలాటాలు లేకుండా ఉత్సాహంగా వినాయక నిమజ్జనం చేసుకోవాలని వాల్మీకిపురం సిఐ రాఘవ రెడ్డి సూచించారు. వాల్మీకిపురం సర్కిల్ పరిధిలో గుర్రంకొండ, వాల్మీకిపురం మండలాల్లో 28 వినాయకుడి నిమజ్జన కార్యక్రమాలు నిర్వహించారు. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిఐ రాఘవ రెడ్డి ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ పండగలు ఎలాంటి గలాటాలు జరగకుండా చేసుకోవడం వలన మనస్సు ఎంతో ప్రశాంతంగా ఉంటుందన్నారు.కార్యక్రమంలో ఎస్ఐలు చంద్రశేఖర్, రఘురాం, సిబ్బంది పాల్గొన్నారు. **నిమ్మనపల్లె :** వినాయక నిమజ్జనం సందర్భంగా ప్రజలు పోలీసుల సూచనలను తప్పక పాటించాలని ఎస్ఐ తిప్పేస్వామి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో వినాయక మండపాలను ఏర్పాటు చేసుకున్న ఉత్సవ కమిటీ సభ్యులు వినాయక నిమజ్జనం సందర్భంగా పోలీసులు ఇచ్చిన సూచనలను తూచా తప్పక పాటించాలన్నారు. ప్రజలకు ఇబ్బంది కలగకుండా, అధిక శబ్దాలు లేకుండా పూజలు నిర్వహించుకోవాలన్నారు. డిజెలను పెట్టి అశ్లీల నృత్యాలను చేస్తే కేసులు నమోదు చేస్తామన్నారు. వినాయక నిమజ్జనం సాయంత్రం 6 గంటల్లోపు చేయాలని, నిమజ్జనం సమయంలో చిన్నపిల్లలు, అధిక జనాభా లేకుండా చూసుకోవాలన్నారు.

క్రైం కార్నర్

యువకుడికి 14 రోజుల రిమాండ్

ప్రజాశక్తి-నిమ్మనపల్లి

పోలీసులపై దురుసుగా ప్రవర్తించిన యువకుడికి కోర్టు 14రోజులు రిమాండ్ విధించినట్లు ఎస్ఐ తిప్పేస్వామి తెలిపారు. పోలీసుల వివరాల మేరకు.. వినాయక చవితి పండుగ సందర్భంగా వెంకోజిగారిపల్లెలోని శివాజీనగర్ కొందరు యువకులు వినాయక మండపాన్ని ఏర్పాటు చేసుకొని వినాయకుని విగ్రహం పెట్టి ఉత్సవాలు నిర్వహిస్తున్నారన్నారు. హిజ్రాలను పిలిపించుకొని మండపం వద్ద అశ్లీల నృత్యాలు చేయడానికి ఏర్పాట్లను చేశారన్నారు. సమాచారం అందుకున్న ఎస్ఐ తిప్పేస్వామి ఉత్సవ కమిటీ సభ్యులను గురువారం ఉదయం గం.11.30లకు పోలీస్ స్టేషన్‌కు పిలిపించుకొని అశ్లీల నృత్యాలు చేయడానికి, డీజేలు పెట్టుకోవడానికి అనుమతులు లేవని కౌన్సిలింగ్ ఇచ్చినట్లు తెలిపారు. ఇదే సమయంలో తుపాకుల రోహిత్ కుమార్ (30) పోలీస్ స్టేషన్ లోనే పోలీస్ అధికారులను ప్రశ్నిస్తూ వారి విధులకు అడ్డంకులు కలిగించి పోలీసు సిబ్బందిపై దాడి చేసి పోలీస్ స్టేషన్‌లో గందరగోళాన్ని సృష్టించారన్నారు. దీనిపై సెంట్రీ పోలీస్ కానిస్టేబుల్ హరి ఇచ్చిన నివేదిక ఆధారంగా పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టి, నిందితుడిని శుక్రవారం కోర్టులో హాజరపరచగా కోర్టు నిందితుడికి 14రోజుల న్యాయపరమైన రిమాండ్ విధించిందన్నారు.

ఆర్‌టిసి బస్సు, బైక్ ఢీ : రైతు మృతి

ప్రజాశక్తి-తంబళ్లపల్లి

మండల పరిధిలోని కోటకొండ వద్ద శుక్రవారం మధ్యాహ్నం ఆర్‌టిసి బస్సు బైక్‌ను ఢీకొనడంతో కుక్కరాజుపల్లెకు చెందిన రైతు శ్రీనివాసులురెడ్డి(50) మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. కొన ఊపిరి ఉందని స్థానికులు భాధితుడిని ప్రయివేట్ వాహనంలో మదనపల్లి జిల్లా ప్రభుత్వాసుపత్రికి తరలించగా, అత్యవసర విభాగం డాక్టర్లు పరీక్షించి శ్రీనివాసరెడ్డి మృతి చెందినట్లు నిర్ధారించారని అన్నారు. ఘటనపై తంబళ్లపల్లె పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఉమామహేశ్వర్ రెడ్డి తెలిపారు.

డ్రైవర్‌కు నాలుగున్నరేళ్ల జైలు శిక్ష

ప్రజాశక్తి-పుల్లంపేట

2023 సంవత్సరం, జూలై 22న రాజంపేట వైపు నుంచి సిమెంట్ ట్యాంకర్ తమిళనాడుకు చెందిన మహాదేవ మద్యం సేవించి నడిపి మండలంలోని చిన్నవరంపాడు సమీపంలో ఆర్‌టిసి బస్సును ఢీకొనగా ఆరుగురు ప్రయాణికులు అక్కడికక్కడే మృతి చెందగా 29 మంది ప్రయాణికులు గాయాల పాలయ్యారు. ఈ కేసును పరిశీలించి రాజంపేట 3వ అదనపు జడ్జి ఎస్.ప్రవీణ్‌కుమార్ లారీ డ్రైవర్‌కు నాలుగు సంవత్సరాల ఆరు నెలలు జైలుశిక్ష విధించినట్లు ఓబులవారిపల్లి ఎస్ఐ మహేష్ నాయుడు తెలిపారు. ఈ కేసులో మొత్తం 56 మంది సాక్షులను విచారించడం జరిగిందని పేర్కొన్నారు. సాక్షులను సమయానికి కోర్టులో హాజరు పరిచిన కేసు పర్యవేక్షణలో ఉన్న రాజంపేట ఎఎస్‌పి మనోజ్ రామ్నాథ్ హెగ్డే, రైల్వే కోడూరు సిఐ వెంకటేశ్వర్లు, ఓబులవారిపల్లి ఎస్ఐ మహేష్‌నాయుడు, కోర్టు కానిస్టేబుల్ వెంకటరమణ, జిల్లా ఎస్‌పి విద్యాసాగర్ నాయుడు ప్రత్యేకంగా అభినం దించారు.